# గ్రీన్ మెడల్స్ కాలనీలో దండు రమేష్ యాదవ్ కన్నె స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ దర్శించుకున్న కాట దంపతులు.





**అమీన్పూర్ నవంబర్ 30 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో దండు రమేష్ యాదవ్ కన్నె స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దండు రమేష్ యాదవ్ కన్నె స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం మొదటిసారి మాల వేసుకొని నిర్వహించుకోవడం జరిగింది. దీనికి స్వాములు పెద్ద ఎత్తున రావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది మా అయ్యప్ప స్వామి మహా పడి పూజకు వచ్చిన స్వాములకు ప్రజా నాయకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు ఆ స్వామి వారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని దండు రమేష్ యాదవ్ కన్నె స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# వడియారం గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసిన ఆకుల స్వప్న రమేష్



**చేగుంట నవంబర్ 30 మెదక్ టుడే న్యూస్**

చేగుంట స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా వడియారం గ్రామానికి చెందిన ఆకుల స్వప్న,రమేష్ నామినేషన్ వేయడం జరిగినది ఆమె మాట్లాడుతూ వడియారం గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కోసం మంచి నాయకులను ఏ నుకోవాలి ఎలాంటి మద్యం డబ్బులకు బానిస కాకుండా ప్రజలు ఎన్నుకోవాలి అన్నారు గ్రామ ప్రజలు నన్ను సర్పంచిగా ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శోభారాణి ఆకుల మల్లేశం పాల్గొనడం జరిగింది.

# చేగుంట నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏ డి ఈ ఆదయ్య

**చేగుంట నవంబర్ 30 మెదక్ టుడే న్యూస్**

చెగుంట సబ్‌స్టేషన్132/33 కె.వి నుండి వెలువడుతున్న 33 కె.వి బోనాల్ ఫీడర్‌కు సంబంధించిన విద్యుత్ సరఫరాను 01-12-2025 తేదీన ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు నిలిపివేయబడుతుందని తెలిపారు 132%ఖఎ% జీవక ఇండస్ట్రీస్ టవర్స్ లైన్‌పై నిర్వహణ పనులు, అలాగే 33%ఖఎ% బోనాల్ ఫీడర్ లైన్‌పై రెక్టిఫికేషన్ పనులు చేయుటకు ఈ క్రింది గ్రామాలు తండాలకు చెందిన గొల్లపల్లి, కన్యారం,రాంపూర్,కర్నాల్‌పల్లి, చిన్నశివనూర్, సంబంధిత తండాలు సరఫరా ఉండదు.అన్ని గృహ, వ్యవసాయ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ప్రజలు సహకరించాలని ఏ డి ఈ కోరారు



# అక్కడ పంచాయతీ ఎన్నికలు జరగవు - ఏకగ్రీవమే అనాదిగా ఆనవాయితీ




**ఖమ్మం జిల్లా,:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత సర్పంచ్, వార్డ్? మెంబర్ల నామినేషన్ల పర్వం శనివారంతో ముగిసింది. అభ్యర్థులూ భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ఇప్పటికే కొన్ని చోట్ల సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు బహిరంగంగా లక్షల్లో వేలంపాటలు కూడా పాడుతున్నారు. అయితే, ఈ గ్రామంలో మాత్రం పంచాయతీ ఎన్నికల సమయంలో ఎలాంటి గందరగోళం ఉండదు. ఎందుకంటే అక్కడ పంచాయతీ రాజ్? వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచీ సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. అదే బాటలో కొత్తగా గ్రామ పంచాయతీగా ఏర్పాటైన హనుమకొండ జిల్లాలో భీమదేవర పల్లి మండలంలోని వీర్లగడ్డ తండాగ్రామ ప్రజలు కూడా తమ సర్పంచ్ అభ్యర్థిని ?రెండోసారి ఏకగ్రీవంగానే ఎన్నుకున్నారు.రెండోసారి ఏకగ్రీవమే : వీర్లగడ్డ తండా కొత్తగా 2018లోనే గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఇక్కడ మొత్తం 600మంది ఓటర్లున్నారు. ఆరు వార్డులు ఉన్నాయి. ఇక్కడ మొదటి సారి ఎన్నికల్లోనూ వార్డుమెంబర్లతో సహా, సర్పంచ్?ను ఏకగ్రీవంగానే ఎన్నుకోవడం గమనార్హం. గుగులోతు తుకారామ్?ను మొదటిసారి సర్పంచ్?గా ఎన్నుకోగా, ప్రస్తుతం మహిళా రిజర్వేషన్? ప్రకారంగా, గుగులోతు పూర్ణిమ రాజును రెండోసారి ఏకగ్రీవంగానే ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న ఆయా గ్రామాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.హనుమకొండ జిల్లా వీర్లగడ్డలో మరోసారి ఏకగ్రీవం %“కొత్తగా 2018లో గ్రామ పంచాయతీగా ఏర్పాటైన మా తండాలో, మొదటి సారీ సర్పంచ్?ను ఏకగ్రీవంగానే ఎన్నుకున్నాం. అప్పుడు జరిగిన పలు అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని, మా గిరిజన వాసులమంతా ఒకే మాటకు కట్టుబడి, మరోసారి మా అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు నిర్ణయించాం. ప్రభుత్వం దీన్ని గమనించి, ఏకగ్రీవంగా ఎన్నుకన్నందుకు కేటాయించే ప్రత్యేక నిధులతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేసి, సహకరించాలని కోరుతున్నాం.” – వీర్లగడ్డ తండా గ్రామ వ్యక్తి.సంప్రదాయదాయాన్ని కొనసాగిస్తూ : ఇక ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలంలోని పాతలింగాల గ్రామంలో పంచాయతీ ఎన్నికలకు నామినేషన్, అభ్యర్థుల ప్రచారం, ఎన్నిక అనేది ఉండదు. ప్రజలు ప్రత్యేకించి పోలింగ్? బూత్?కి వెళ్లి ఓటు వేయరు. అక్కడ పంచాయతీ రాజ్? వ్యవస్థ ఏర్పాటు అయినప్పట్నుంచే రెండోసారీ ఏకగ్రీవమే : వీర్లగడ్డ తండా కొత్తగా 2018లోనే గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఇక్కడ మొత్తం 600మంది ఓటర్లున్నారు. ఆరు వార్డులు ఉన్నాయి. ఇక్కడ మొదటి సారి ఎన్నికల్లోనూ వార్డుమెంబర్లతో సహా, సర్పంచ్?ను ఏకగ్రీవంగానే ఎన్నుకోవడం గమనార్హం. గుగులోతు తుకారామ్?ను మొదటిసారి సర్పంచ్?గా ఎన్నుకోగా, ప్రస్తుతం మహిళా రిజర్వేషన్? ప్రకారంగా, గుగులోతు పూర్ణిమ రాజును రెండోసారి ఏకగ్రీవంగానే ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న ఆయా గ్రామాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.సర్పంచ్?ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనవాయతీగా వస్తోంది. గ్రామ ప్రజలంతా అనాదిగా ఒకే మాటకు కట్టుబడి ఐక్యమత్యంతో తమ అభ్యర్థిని ఎన్నుకుంటున్నాఇక ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలంలోని పాతలింగాల గ్రామంలో పంచాయతీ ఎన్నికలకు నామినేషన్, అభ్యర్థుల ప్రచారం, ఎన్నిక అనేది ఉండదు. ప్రజలు ప్రత్యేకించి పోలింగ్? బూత్?కి వెళ్లి ఓటు వేయరు. అక్కడ పంచాయతీ రాజ్? వ్యవస్థ ఏర్పాటు అయినప్పట్నుంచే రెండోసారీ ఏకగ్రీవమే : వీర్లగడ్డ తండా కొత్తగా 2018లోనే గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఇక్కడ మొత్తం 600మంది ఓటర్లున్నారు. ఆరు వార్డులు ఉన్నాయి. ఇక్కడ మొదటి సారి ఎన్నికల్లోనూ వార్డుమెంబర్లతో సహా, సర్పంచ్?ను ఏకగ్రీవంగానే ఎన్నుకోవడం గమనార్హం. గుగులోతు తుకారామ్?ను మొదటిసారి సర్పంచ్?గా ఎన్నుకోగా, ప్రస్తుతం మహిళా రిజర్వేషన్? ప్రకారంగా, గుగులోతు పూర్ణిమ రాజును రు.ఖమ్మం జిల్లా పాతలింగాలలో కొనసాగుతున్న ఏకగ్రీవం %మొదటి సారి సర్పంచ్?గా మాజీ మంత్రి : గ్రామంలో మొత్తం ఎనిమిది వార్డులకు 788 మంది ఓటర్లున్నారు. అయితే తొలిసారి ఇక్కడ దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇల్లందు సమితి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి ఇక్కడ వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగానే ఎన్నుకోవడం సంప్రదాయంగా మారింది. ఏజెన్సీ ప్రాంతం కావడంతో, ఇక్కడ గిరిజన ప్రజలే అభ్యర్థులుగా కొనసాగుతున్నారు.రెండో విడతలో జరిగే ఎన్నికలకు సంబంధించి ఆదివారంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ సారి ఇక్కడ మహిళా అభ్యర్థులకు రిజర్వేషన్ కల్పించడంతో కిన్నెర సుజాతను ఆనవాయతీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని తెలంగాణ వ్యవసాయ, సంక్షేమ కమిషనర్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్?రెడ్డి అక్కడి స్థానికుల సమక్షంలో వెల్లడించారు. తమ గ్రామంతో పాటు మాజీ ఎమ్మెల్యే నరసయ్య పంచాయతీలోనూ ఇదే ఏకగ్రీవ చరిత్ర సాగుతోందని ఆయన తెలిపారు.

# అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియలో హెల్ప్ డెస్క్ సహకారం తీసుకోవాలి

- స్క్రూటీని నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలి
- ఎన్నికల సాధారణ పరిశీలకులు
- భారతి లక్పతి నాయక్

**పాపన్నపేట,నవంబర్,30, మెదక్ టుడే న్యూస్:**

ఆదివారం పాపన్నపేట మండలం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు నిర్వహిస్తున్న స్క్రూటీని సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మెదక్ ఆర్ డి ఓ రమాదేవితో కలిసి పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు భారతీ లక్పతి నాయక్ మాట్లాడుతూ, మొదటి విడత సర్పంచ్ వార్డ్ మెంబర్ స్థానాలకు పాపన్నపేట మండలంలో 40 గ్రామపంచాయతీలుగాను సర్పంచ్-221, వార్డ్ మెంబర్స్-727 నామినేషన్లను స్వీకరించడం జరిగిందని. స్క్రూటీని ని చేయగా 02 నామినేషన్లు రిజెక్ట్ చేయడం జరిగిందని వార్డ్ మెంబర్స్ ప్రపోజర్స్ వారికి సంబంధించిన వార్డులో లేరు వివరాలు తప్పుగా సమర్పించారు అందువలన వారు వేసిన నామినేషన్స్ రిజెక్ట్ అయినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చేగుంట గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన దుంపల రమ్య

**చేగుంట నవంబర్ 30 మెదక్ టుడే న్యూస్**

చేగుంట స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చేగుంట గ్రామానికి చెందిన దుంపల రమ్య రాజు, ఇంటి నుండి భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లి నామినేషన్ వేసినారు. ర్యాలీలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రమ్య రాజు, మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, రంగయ్యగారి రాజిరెడ్డి, గుండ్ల సంపత్ కుమార్, మహమ్మద్ ఆలీ, సోమ సత్యనారాయణ, తలారి శ్రీనివాస్, ఆకుల మల్లేశం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది



